

క్లినిక్‌ను సీజ్ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు

ప్రజల ఆరోగ్యంతో చెలగాటం వద్దు

- డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు
- అనుమతుల్లేని క్లినిక్‌లు సీజ్

షాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): షాబాద్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ క్లినిక్‌లను మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగేంద్రబాబు సిబ్బందితో వెళ్లి సీజ్ చేశారు. అర్హత లేకున్నా, స్థాయికి మించి ఇంజక్షన్లు, సెలైన్లను రోగులకు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమొద్దన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేసేందుకు వెళ్లగా, అప్పటికే ఆర్ఎంపీలు క్లినిక్‌లను మూసివేసి వెళ్లడంతో వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. క్లినిక్‌ల నిర్వాహకులు అర్హత, అనుమతుల పత్రాలను జిల్లా వైద్యాధికారికి సమర్పించి క్లినిక్ నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా క్లినిక్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు సైతం అర్హత లేని ఆర్ఎంపీలను ఆశ్రయించొద్దని సూచించారు. ఆయన వెంట వైద్యులు ప్రభాకర్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

మడిగెలకు మంచి డిమాండ్

- ఒకటో నంబర్‌కు అత్యధికంగా రూ.42,116

ఇబ్రహీంపట్నం, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ మడిగెలకు ఈ - వేలంలో మంచి డిమాండ్ వచ్చింది. నూతనంగా నిర్మించిన 17 మడిగెలకు మంగళవారం మార్కెట్ యార్డులో మార్కెటింగ్ అధికారులు, పాలకవర్గం సమక్షంలో ఈ-వేలం నిర్వహించారు. ఒకటో నంబర్ మడిగె అత్యధికంగా రూ.42,116 పలికింది. అలాగే 16వ నంబర్ మడిగె తక్కువగా రూ.20,500 పలికింది. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ మల్లేశం, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రగతిపథంలో మహిళా సంఘాలు

- జిల్లా సెర్ప్ అధికారి నర్సింహ

చేవెళ్ల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించాయని సెర్ప్ జిల్లా అధికారి నర్సింహ అన్నారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళాలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. మహిళల కోసం పౌల్ట్రీ, డెయిరీ, పాడి పరిశ్రమ, ఎంటర్‌ప్రైజెస్, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, గోదాంలు, పెట్రోల్ బంక్‌లు మొదలైన స్కీములను అమలు చేస్తుందన్నారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎం భారతి, ఎంపీఎం శోభారాణి, సీసీలు నర్సింహులు, షబ్బీర్, వీవోలు, వీఏవోలు, మహిళా సమాఖ్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోటీలో లేని పార్టీల తొలగింపు!

రంగారెడ్డి అర్బన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో పోటీలో లేని మూడు రాజకీయ పార్టీలను రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్య సమితీ పార్టీ, జాతీయ మహిళా పార్టీ, యువ తెలంగాణ పార్టీ 2019 నుంచి లోక్ సభ, రాష్ట్ర శాసన సభ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 29ఎ ప్రకారం ఆ పార్టీలు పని చేయడం లేదని స్పష్టమైందన్నారు. ఆర్టికల్ 324, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 29ఎ కింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ ఈ పార్టీలను రిజిస్టర్ పార్టీల జాబితా నుంచి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి ఈనెల 11వ తేదీ నాటికి తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించాలన్నారు. ఈనెల 15వ తేదీన విచారణ ఉంటుందని, పార్టీ అధ్యక్ష, కార్యదర్శి హాజరు కావాలన్నారు. ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ ఏమి చెప్పలేదని భావించి, ఎన్నికల కమిషన్ రద్దు చేస్తూ ఉత్వర్వులు జారీ చేస్తుందని పేర్కొన్నారు.

మున్సిపాలిటీల్లో ఉల్లాస్ 7

వయోజన విద్య అమలుకు ప్రత్యేక కార్యక్రమం

మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులకు బోధన

38 కిలోల గంజాయి పట్టివేత 7

నలుగురి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

అర్హులకు కొత్త రేషన్ కార్డులు వచ్చేస్తున్నాయ్. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు వారం రోజుల్లో తెరపడనుంది. కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చడం ద్వారా అనేక మందికి లబ్ది చేకూరనుంది. కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 14న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కార్డులను అందజేయనున్నారు. ఇప్పటికే అర్హుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. కార్డుల పంపిణీకి కూడా ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాకు మొత్తం 54,606 కొత్త కార్డులు మంజూరయ్యాయి.



తీరనున్న పరేషన్

జిల్లాకు కొత్త రేషన్ కార్డులు 54,606

కొత్త రేషన్ కార్డుల జారీకి ఆదేశాలు

14న పంపిణీ చేయనున్న సీఎం రేవంత్.. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అందజేత

లబ్ధిదారుల నిరీక్షణకు తెర.. అర్హుల జాబితా సిద్ధం చేసిన అధికారులు



రంగారెడ్డి అర్బన్, జూలై 8(ఆంధ్రజ్యోతి) : పేదల సుదీర్ఘ నిరీక్షణ ఫలించనుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ప్రక్రియను ప్రారంభించేందుకు అర్హుల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈనెల 14న ముఖ్యమంత్రి కొత్త రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని

మిగతా 8వ పేజీలో...

కొత్త కార్డులను సిద్ధం చేస్తున్నాం



జిల్లాలో 54,606 కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రేషన్ కార్డుల్లో యాడింగ్ కోసం ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. యాడింగ్ కోసం వచ్చిన 1.11 లక్షల దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 89 వేలకుపైగా దరఖాస్తులను ఆమోదించడం జరిగింది. ఇంకా 33 వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. పరిశీలించి అమోదించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- వనజాత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

పరిశీలనలో ప్రజాపాలన దరఖాస్తులు

రేషన్ కార్డు కోసం ప్రజాపాలనలో 1,68,700 మంది రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. అందులో లక్షా ఒక వెయ్యి మందికి సంబంధించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. పరిష్కరించే ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది.

దశల వారీగా..

ఒక వైపు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు మరో వైపు ఇప్పటికే ఉన్న కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చడం కూడా జరిగింది. దీని ఫలితంగా అనేక మందికి లబ్ధి చేకూరనుంది. అయితే రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుంది. వచ్చే దరఖాస్తులను దశలవారీగా పరిశీలించి ప్రభుత్వం కార్డులను జారీయ చేయనుంది.



ఎన్కెపల్లిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేయిస్తున్న అధికారులు

కంచె దాటలేరు

ప్రభుత్వ భూముల రక్షణకు ఫెన్సింగ్

మొయినాబాద్, జులై 8(ఆంధ్రజ్యోతి): మొయినాబాద్ అంటేనే భూమ్.. హైదరాబాద్‌కు చేరువగా ఉండడంతో అందరి చూపు ఇటువైపే.. మండల పరిధిలో ఎక్కడికెళ్లినా రూ.కోట్ల విలువ చేసే భూములే.. వెంచర్లు, ఫాంహౌస్‌లతో కళకళలాడుతుంటుంది. అయితే పట్టాభూములు కొనుగోలు చేస్తున్న రియల్టర్లు ప్రభుత్వ భూములపై కన్నేశారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా చెరలో ఉన్నాయి. అలాంటి భూములను స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ యంత్రాంగం నడుం బిగించింది. మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికతో ఆక్రమణలో ఉన్న భూములను స్వాధీనం చేసుకుంటున్నారు.

మొదటి విడతలో 300 ఎకరాలాలకు..

ఒత్తిళ్లను లెక్క చేయకుండా ఆక్రమణల కూల్చివేత

సర్వే చేసి హద్దులు గుర్తిస్తున్న అధికారులు

ఆక్రమణల కూల్చివేతలు

ప్రణాళిక ప్రకారం రెవెన్యూ రికార్డుల ప్రకారం గ్రామాల్లో సర్వే చేయించారు. అత్యధికంగా ప్రభుత్వ భూములున్న అజీజ్‌నగర్, తోలుకట్ట, చిలుకూరు, హిమాయత్‌నగర్, కనకమామిడి, పెద్దమంగళారం సురంగల్ గ్రామాల్లో 300 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను గుర్తించారు. ఆ భూముల విలువ రూ.వెయ్యి కోట్ల వరకు ఉంటుంది. ఆయా గ్రామాల్లో

మిగతా 8వ పేజీలో...

ఆక్రమణలు జరుగకుండా హద్దుల గుర్తింపు

ప్రభుత్వ భూములకు కంచె ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. భవిషత్తులో ఆక్రమణలు జరుగకుండా హద్దులు ఏర్పాటు చేస్తున్నారు. మొదటి విడతలో 300 ఎకరాల భూమిని కాపాడేందుకు కంచె ఏర్పాటుకు సిద్ధమయ్యారు. కలెక్టర్ నారాయణరెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ ఆదేశాలతో తహసీల్దార్ గౌతమ్‌కుమార్ సబ్బందితో కలిసి ప్రభుత్వ భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులు ప్రారంభించారు. డిప్యూటీ తహసీల్దార్ వినోద్, గిర్దావర్లు రాజేష్, రోజా, మండల సర్వేయర్ జలజ, డిజిటల్ సర్వే చేసి భూములకు సంబంధించి మ్యాపులు తయారు చేశారు. ప్రభుత్వ భూముల్లో బోర్డులు పాతారు.

సర్కారు భూములను కాపాడుతున్నాం



మొయినాబాద్ మండల పరిధిలో రూ.కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములున్నాయి. వాటిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మొదటి విడుతలో 300 ఎకరాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నాం. రెండో విడుతలో మండలంలోని మిగితా గ్రామాల్లో కంచెలు ఏర్పాటు చేస్తాం. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ప్రస్తుతం మండలంలోని కనకమాడి రెవెన్యూలోని ప్రభుత్వ భూములకు కంచె ఏర్పాటు చేస్తున్నాం.

- గౌతమ్‌కుమార్, తహసీల్దార్, మొయినాబాద్

డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్రస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు ఆమనగల్లుకు చెందిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. వైద్య రంగంలో అందించిన సేవలకుగాను జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో మంగళవారం అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి చేతులమీదుగా శ్రీనివాస్‌రెడ్డి అవార్డుతోపాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. 55 ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తూ పేదల అభిమానం చూరగొన్న డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్లు చెన్నకిషన్‌రెడ్డి, రమేశ్‌బాబు, నరేందర్ రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వీరబొమ్మ బిక్షపతి, రాంరెడ్డి, లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ దామోదర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, జిల్లా చైర్మన్లు జూలూరి రమేశ్, చంద్రశేఖర్, మిట్టపల్లి అంజయ్య, జోన్ చైర్మన్, లింగయ్య, రీజియన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, పీఆర్‌వో పాషా, కార్యదర్శి శ్రీనివాస్, జూలూరి జయప్రకాశ్ అభినందించారు.

భూదాన్ భూములను రక్షించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య



మాట్లాడుతున్న జంగయ్య

షాద్‌నగర్ అర్బన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అన్యాక్రాంత మవుతున్న ప్రభుత్వ, భూదాన్ భూములను పరిరక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య డిమాండ్ చేశారు. షాద్‌నగర్ పెన్షనర్ భవనంలో మంగళవారం నిర్వహించిన సీపీఐ ఫరూఖ్‌నగర్ మండల ఆరో మహాసభకు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేక ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములు కబ్జాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. సీపీఐ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామ గ్రామాన శత జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా సీపీఐ ఫరూఖ్‌నగర్ మండల కార్యదర్శిగా లింగంనాయక్, సహాయ కార్యదర్శులుగా పవన్ చౌహాన్, రమేష్‌ను ఎన్నుకున్నారు. నాయకులు పానుగంటి పర్వతాలు, శ్రీను, బుద్దుల జంగయ్య, చంద్రబాబు, గోవింద్‌నాయక్, రమేష్, రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

రాష్ట్రాభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం, జులై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధే ధ్యేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, తక్కళ్లపల్లి, నందివనపర్తి, నజ్దిక్‌సింగారం, అయ్యవారిగూడ, యాచారం గ్రామాల్లో రూ.కోటీ 89 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.8లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందన్నారు. ఫార్మాసిటీకి భూములిచ్చిన వారికి ఎకరానికి సమాన విలువైన ప్లాట్లను అందిస్తున్నామన్నారు. కొత్తపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 32, 178, 182, 222, 242లోని భూములకు రైతు భరోసాతో వర్తింపజేయాలని పలువురు రైతులు, సీపీఎం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, బీఎన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆర్.వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నర్సింహ, ఎండీ అక్బర్, మాజీ జెడ్పీటీసీ మహిపాల్, ఎండీ రనీ, ఈసీ శేఖర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఉదయశ్రీ, ఎంపీడీవో రాధారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజు, ఏఈ సుభాష్. పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ వంశీ తదితరులున్నారు.

వాస్తవాలు రాస్తే..

'తెలంగాణ బీఆర్ఎస్ జాగీరా' అని ఆంధ్రజ్యోతిలో వాస్తవాలు రాస్తే బీఆర్ఎస్‌కు మింగుడు పడడం లేదని ఎమ్మెల్యే రంగారెడ్డి బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. తెలంగాణ మీ జాగీరా? వాస్తవాలు రాస్తే పత్రిక కార్యాలయంపై, ఏబీఎన్ చానల్‌పై బీఆర్ఎస్ దాడులకు యత్నించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంపై బీఆర్ఎస్‌కు నమ్మకం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ దృష్టిలో 'నమస్తే తెలంగాణ' ఒక కరపత్రం లాంటిదన్నారు. సమావేశంలో బీఎన్‌రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.



గురుపౌర్ణమి వేళ భక్తుల ర్యాలీ

గురుపౌర్ణమిని పురస్కరించుకొని మండల పరిధిలోని పులిమామిడిలోని నిఖిల్‌చేతన్ ఆశ్రమంలో వేడుకలకు ఏర్పాట్లు చేశారు. మంగళవారం తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో ఆశ్రమ గురూజీ అనీల్‌కుమార్ జ్యోషి మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి పంక్షన్‌హాల్ నుంచి పులిమామిడిలోని ఆశ్రమం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. భక్తుల భజన, భక్తి పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ర్యాలీలో సుమారు రెండు వేలకు పైగా భక్తులు పాల్గొన్నారు. బుధ, గురువారాల్లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ర్యాలీలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సీఐ సీతారాం బందోబస్తు ఏర్పాటు చేశారు.

కందుకూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి)

హజ్ యాత్రికులకు ఘనస్వాగతం

శంషాబాద్ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి హజ్ యాత్రకు బయలుదేరిన 40 మంది యాత్రికులు తిరిగొచ్చారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో వారి కుటుంబ సభ్యులు మంగళారం ఘన స్వాగతం పలికారు. యాత్రలో 40 రోజుల పాటు మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఆల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండు సార్లు ఉమ్రా యాత్రకు తీసుకెళ్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ హఫీజ్ మొహ్మద్ ఫయాజ్ అలీ తెలిపారు



జుంటివాగు కబ్జాపై కలెక్టర్ ఆరా!

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బషీరాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): 'జుంటువాగు కబ్జా?' అనే శీర్షికన అంటూ ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్ సంబంధిత శాఖ అధికారులను ఆరా తీసినట్లు సమాచారం. ఈ విషయమై ఇరిగేషన్‌శాఖ ఈఈ మధుసూదన్‌రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ వాగు కబ్జాపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి జాయింట్ సర్వేతో కబ్జాను గుర్తించి నివేదించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ వాగు, కబ్జా ప్రాంతం యాలాల, తాండూరు, బషీరాబాద్ మండలాల పరిధిలో ఉండటంతో తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ కూడా ఆరా తీశారు. తాండూరు ఇరిగేషన్ శాఖ డీఈఈ కిష్టయ్య సెలవులో ఉండటంతో బుధవారం వాగు కబ్జా ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో సంయుక్త సర్వే చేయించనున్నట్లు సంబంధిత శాఖ అధికారి ఒకరు తెలిపారు.

బల్దియా సార్లూ.. జర దేఖోనా!

- డ్రైనేజీపై దర్జాగా షెడ్లు వేసి వ్యాపారం
- పట్టించుకోని అధికారులు

తాండూరు, జూలై8(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫుట్‌పాత్, మురుగు కాల్వలపై అక్రమించుకున్న షెడ్లు, దుకాణదారుల ఆక్రమణలపై ఉన్న వాటిని తొలగిస్తున్నామని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. అయితే వారు చెప్పే మాటలకు వాస్తవ పరిస్థితికి పొంతన లేదని స్థానికులు అంటున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా డ్రైనేజీలు, రోడ్లను ఆక్రమించిన ప్రాంతాలను తొలగిస్తున్నామని ఇన్‌చార్జి కమిషనర్ విక్రం సింహారెడ్డి చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బడాబాబులు డ్రైనేజీలపై కబ్జా చేస్తుంటే వాటి జోలికి వెళ్లకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాండూరులో రద్దీగా ఉండే సర్దార్‌పటేల్ చౌరస్తా వద్ద నేషనల్ హైవేపై పెద్ద మురుగు కాల్వ నిర్మించారు. ఆ కాల్వపై దర్జాగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఏకంగా కబ్జా చేసి షెటర్ల విక్రయం దుకాణం, షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. పరిసరాల్లో ఉన్న దుకాణాలను తొలగించినప్పటికీ వారికి మినహాయింపు ఇచ్చారు. ఈ విషయంలో కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బందికి ఈ కబ్జా ఎందుకు కనిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి.



తాండూరు సర్దార్ పటేల్ చౌక్‌లో డ్రైన్‌పై కబ్జాచేసి వ్యాపారం



హోమంలో భక్తులు

వేదాద్రిపై ఘనంగా దత్త జయంతి

తలకొండపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వెల్జాల వేదాద్రిగుట్టపై శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో మంగళవారం దత్త జయంతిని పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి అవన కార్యక్రమం, ప్రత్యేక పూజలు, హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దత్తాత్రేయ సేవాసమితి ఆధ్వర్యంలో అర్చకులు గూడ నర్సింహమూర్తి, శ్రీనివాసమూర్తి, మురళీధర్ శర్మల ఆధ్వర్యంలో అభిషేకం, మహాభిషేకం, సహస్రనామ పూజార్చన కార్యక్రమాలు, పూజలు కొనసాగాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నారాయణ, తిరుపతిరెడ్డి, అశోక్‌బాబు, నర్సింహులు, అజీజ్, ఆరిఫ్, కృష్ణయ్యగౌడ్, నరేందర్ గౌడ్, లక్ష్మణ్, రాజేందర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రవీంద్రచారి, శ్రీశైలం యాదవ్, శ్రీరాములు, చెన్నయ్య, బాలస్వామి, సంపత్, మాధవులు, గోపాలకృష్ణ, దత్తాత్రేయ శర్మ, ప్రవీణ్‌శర్మ, వెంకటేశ్వర శర్మ, ఆంజనేయ శర్మ, పాల్గొన్నారు.

గిరిజన బిడ్డకు బంగారు పతకాలు

మంచాల, జూలై 8(ఆంధ్రజ్యోతి): పేదరికంలో పుట్టినా ఆర్థిక ఇబ్బందులను అధికమించి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాడు గిరిజన బిడ్డ మెఘావత్ నరేష్. మంచాల మండల పరిధి పటేల్ చెర్వుతండాకు చెందిన నరేష్ వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో 23వ స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాలు తీసుకుని శభాష్ అనిపించుకున్నాడు. పటేల్ చెర్వుతండాకు చెందిన మెఘావత్ రాముూనాయక్, గంగబాయి దంపతుల మూడో కుమారుడు నరేష్‌కు చిన్నప్పటినుండే చావుపై అమితాసక్తి ఉండేది. నిరుపేద కుటుంబంలో పుట్టిన నరేష్ తన విద్యాభ్యాసమంతా ప్రభుత్వ విద్యాలయాల్లోనే పూర్తిచేయడం విశేషం. కాకతీయ యూనివర్సిటీలో ఎకనామిక్స్ ఆర్థిక విభాగంలో పీజీ పూర్తి చేశాడు. ఈ క్రమంలో మైక్రో ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్‌కు సంబంధించి ఐదు అంశాల్లో నరేష్ చేసిన పరిశోధనలకుగాను బంగారు పతకాలు సాధించాడు. నరేష్ మాట్లాడుతూ పేదరికం అనేది ఉన్నత చదువులకు అడ్డుకాదని, కష్టపడి చదివినందువల్లే ఈ లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పాడు.



అవార్డు అందుకుంటున్న నరేష్

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చేవెళ్ల, జూలై 8(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లికి చెందిన నిరుపేద కృష్ణ ఇంట్లో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే సన్నబియ్యంతో చేసిన భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూధన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, జనార్దన్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, కృష్ణరెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మధుసూదన్‌గుప్తా, పాండుయాదవ్, జనార్దన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



భోజనం చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

అనుమతులు లేని రిసార్ట్స్‌ను మూసి వేయాలి

- బోటు ప్రమాదంపై ఎంపీ కొండా ఆగ్రహం
- కలెక్టర్‌కు లేఖ

వికారాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా సర్పన్‌పల్లి చెరువు వద్ద ఈనెల 5వ తేదీన బోటింగ్ చేస్తున్న ఇద్దరు మహిళలు చెరువులో పడి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కాగా సర్పన్‌పల్లి చెరువు పక్కన అనుమతులు లేకుండా కొనసాగుతున్న వైల్డర్‌నెస్ రిట్రీట్ రిసార్ట్‌పై చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే విధంగా పర్యావరణానికి నష్టం కలిగించే ఈ రిసార్ట్‌ను తక్షణమే మూసి వేయాలని కలెక్టర్‌కు ఎంపీ మంగళవారం లేఖ రాశారు. ఎన్నో ఫిర్యాదులు, మీడియా రిపోర్టులు వచ్చినా అధికారులు చర్యలు తీసుకున్నా, గతంలో సీజ్ చేసిన తర్వాత కూడా మళ్లీ ఈ రిసార్ట్ యాజమాన్యం తిరిగి అక్రమంగా ప్రారంభించిందని పేర్కొన్నారు. రిసార్ట్ అక్రమంగా అసైన్మెంట్ భూములపై నిర్మించబడినదని అది ప్రభుత్వానికి చెందిన భూమి అయినప్పటికీ వాణిజ్య కార్యక్రమాలకు దుర్వినియోగం జరుగుతోందని తెలిపారు. స్థానిక రైతులు తరతరాలుగా పశువుల మేత కోసం, ఎడ్లబండ్లతో పొలాలకు వెళ్లేందుకు వాడుతున్న శిఖం భూముల్లో ట్రెంచ్‌లు తవ్వి, వారి రాకపోకలను అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలను చెరువు ప్రాంతానికి రాకుండా చేయడానికి విదేశీ జాతీ కుక్కలను కాపలాగా పెట్టిన పరిస్థితి మరింత ఆందోళకరమని లేఖలో ప్రస్తావించారు. రిసార్ట్‌ను తక్షణమే మూసివేసి పూర్తిగా దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎంపీ లేఖ రాశారు.

జాతీయ రహదారి పనులు వెంటనే ప్రారంభించాలి

వికారాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అకాడమి నుంచి మన్నెగూడ జాతీయ రహదారి పనులను వెంటనే ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలనివి కారాబాద్ డిస్ట్రిక్ డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ అన్నారు. ఎన్‌హెచ్ 163మార్గంలో ప్రతీరోజు ఏదో ఒక చోట ప్రమాదం జరిగి మృతులు, క్షతగాత్రులు పెరుగుతున్నారని తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులు ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు. ఈ రోడ్డు విషయమై తమ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వివిధ ప్రజాసఘాల ప్రతినిధులు కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

వికారాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంగళవారం ఆయన నివాసంలో మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.



కేసీఆర్‌ను కలిసిన సబితా ఇంద్రారెడ్డి, మెతుకు ఆనంద్



బంట్వారంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

వైఎస్సార్ సేవలు మరువలేనివని

బంట్వారం జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి(వైఎస్సార్) సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి వైఎస్సార్ ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోచారం వెంకటేశం, మహేందర్ రెడ్డి, నర్సింహులు, నర్సింహారెడ్డి, వీరేశం, తౌఫిక్ పాషా, ముజీబ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

మహేశ్వరం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని, ఈమేరకు త్వరలో పార్టీ కమిటీలు పూర్తి చేయనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండల, గ్రామ, మున్సిపాలిటీల కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు పార్టీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. నాయకులు వెంకట్‌రెడ్డి, జానకీరామ్, యాదయ్య, పద్మ, సమత, శేఖర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



యాదయ్యను సన్మానిస్తున్న ఎస్సై వరప్రసాద్

నేర పరిశోధనకు సీసీ కెమెరాలు దోహదం

కడ్తాల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఒక్క సీసీ కెమెరా వంది పోలీసులతో సమానమని ఎస్సై వరప్రసాద్ అన్నారు. నేర పరిశోధన, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. మండల కేంద్రానికి చెందిన వడ్డెర సంఘం అధ్యక్షుడు యాదయ్య, సంఘం సభ్యులు జాతీయ రహదారి పక్కనే ఉన్న ఈదమ్మ ఆలయంలో సోలార్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. రూ.10 వేల వ్యయంతో సీసీ కెమెరాలను కొనుగోలు చేసి మంగళవారం ఆలయం వద్ద సీసీ టీవీ ఇన్‌చార్జి మహేశ్, కానిస్టేబుల్ శేఖర్‌లతో కలిసి స్థానిక ఎస్సైకి అందజేశారు. యాదయ్యతో పాటు సంఘం సభ్యులను ఎస్సై అభినందించి సత్కరించారు. ఆలయాలు, ప్రార్థన స్థలాలు, పట్టణ, గ్రామాల ప్రధాన కూడళ్లు, దుకాణాల ఎదుట సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ గంగాధర్ సూచించారు.



రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మేడ్చల్ టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, భూ భారతికి సంబంధించిన దరఖాస్తులకు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో ఏమైన ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన డ్వాక్రా మహిళా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సమావేశంలో డీపీఎం నర్సిములు, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

తాండూరురూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అడిషనల్ డీఆర్‌డీవో నర్సింహులు పేర్కొన్నారు. మంగళవారం తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో మహిళా శక్తి సంబురాలపై మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలను నూతన సంఘంలో చేర్పించి అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు వడ్డీలేనిరుణాలు, పెట్రోల్ బంక్‌ల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, స్కూల్ యూనిఫాంలపై చర్చించారు. కార్యక్రమంలో సెర్ప్ ప్రోగ్రాం మేనేజర్ భీమయ్య, ఏపీఎం ఆనంద్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, కార్యదర్శి భానుప్రియ, కోశాధికారి నాగమణి, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

మునిసిపాలిటీల్లో ఉల్లాస్

- మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులకు బోధన
- వలంటీర్లు, మెప్మా, డీఆర్డీఏ, ఐసీడీఎస్, విద్యా శాఖల సమన్వయంతో అమలు



ఉల్లాస్ సర్వేను పరిశీలిస్తున్న మెప్మా పీడీ రవికుమార్

తాండూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీల్లో వయోజన విద్యను అమలు చేయనున్నారు. 'ఉల్లాస్' పేరిట మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 15 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయసున్న నిరక్షరాస్యులకు చదవడం, రాయడం, లెక్కించడం నేర్పుతారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న యోజన. ఈ నేపథ్యంలోనే జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించే ప్రక్రియ ప్రారంభమైంది.

జీవన, వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు..

అక్షరాస్యతతో పాటు, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమంలో జీవన నైపుణ్యాలు, నియోలిటరేట్(కొత్తగా అక్షరాస్యులైన వారికి) స్థానికంగా ఉద్యోగాలు కల్పించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వారు చేస్తున్న పనుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందిస్తారు. ప్రాథమిక విద్యకు సమానమైన కోర్సులను ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు నేర్పుతారు.

మార్గదర్శకాలు..

15ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్న నిర్లక్షరాస్యులు ఈ కార్యక్రమం కిందకి వస్తారు. నిరక్షరాస్యులతో 15 నుంచి 20 మంది చొప్పున గ్రూపులను ఏర్పాటు చేస్తారు. ఆన్‌లైన్ టీచింగ్, లెర్నింగ్, అసెస్మెంట్ సిస్టమ్, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ సహకారంతో 'ఓట్ లాస్' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా బోధిస్తారు. బ్లాక్ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా/అంగన్‌వాడీ వర్కర్లు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు ఇల్లిల్లు తిరిగి నిరక్షరాస్యులను గుర్తిస్తారు. 15 నుంచి 20 మంది చొప్పున గ్రూప్‌లను ఏర్పాటుచేస్తారు. వారికి బోధించేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారికి గ్రూపుల బాధ్యతలను అప్పగిస్తారు.

బోధించే కేంద్రాలివే...

పాఠశాలలు, కమ్యూనిటీ కేంద్రాలు, అంగన్‌వాడీసెంటర్లు వంటిచోట్ల మహిళలకు అక్షరాస్యత తరగతులను నిర్వహిస్తారు. డిజిటల్ కంటెంట్‌తో బోధించేందుకు కంప్యూటర్లు, టీవీలున్న గదులను గుర్తించేలా ప్రణాళిక రూపొందించారు. రోజూ రెండు గంటల పాటు బోధిస్తారు. అభ్యసన ప్రక్రియ పూర్తయ్యాక వయోజనులకు అసెస్మెంట్ టెస్టుకు నిర్వహించి వారి పెర్మామెన్స్ మేరకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారు. నిరక్షరాస్యత నిర్మూలించి ప్రజల జీవన నైపుణ్యాలను పెంపొందించి, 'సమగ్ర సామాజిక అభివృద్ధి' సాధనే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి కేంద్ర రూపకల్పన చేసింది. కాగా ఉల్లాస్ మొబైల్ యాప్ కూడా అందుబాటులో ఉంది. ఈ యాప్‌లో కార్యక్రమ వివరాలను నమోదు చేస్తారు.

1,051 మందికి ప్లాట్ల కేటాయింపు



మీర్ఖాన్‌పేట ఏటీసీ కేంద్రంలో లాటరీ తీస్తున్న అధికారులు

కందుకూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఫార్మసిటీ నిర్వాసితులకు మండలంలోని మీర్ఖాన్‌పేట, పంజగూడ, తిమ్మాయిపల్లి రెవెన్యూ పరిధిలో హెచ్‌ఎండీఏ లేఅవుట్‌లో రెండో రోజు రైతులకు మంగళవారం లాటరీ ద్వారా ఇండ్ల స్థలాలను కేటాయించారు. మొదటి రోజు అర ఎకరంలోపు లబ్ధిదారులకు 60 గజాల చొప్పున ఇంటి స్థలాలను 670 మందికి కేటాయించగా, మంగళవారం ఎకరం ఇచ్చిన రైతులకు 121 గజాల చొప్పున 1,051 మందికి ప్లాట్లను కేటాయించారు. లాటరీలో పాల్గొనే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కందుకూరు, ఇబ్రహీంపట్నం ఆర్డీవోలు జగదీశ్వర్‌రెడ్డి, అనంతరెడ్డి, టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రావణ్‌కుమార్ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీపీఓ సురేశ్‌మోహన్, కందుకూరు, యాచారం మండలాల రెవెన్యూ అధికారులు, టీఎస్ఐఐసీ సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటేందుకు తీసిన గుంతలను పరిశీలిస్తున్న అధికారులు

దండుమైలారంలో కేంద్ర బృందం

ఇబ్రహీంపట్నం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరు, పేమెంట్ విధానంలో సరికొత్త విధానాలను అమల్లోకి తీసుకురావడానికి రాష్ట్రంలో ఇబ్రహీంపట్నం మండలం ఎంపికైంది. ఈ క్రమంలో జాతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ ఎన్ఐఆర్డీలో శిక్షణ నిమిత్తం వచ్చిన వివిధ రాష్ట్రాల అధికారులు మంగళవారం దండుమైలారంలో పర్యటించారు. ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఉపాధి పనుల వివరాలను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు డీఆర్డీవో సుభాషిణి వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ ప్రాజెక్టు అధికారులు అలివేంద్ర కుమార్, స్వాగత్‌దాస్, అమిత్‌కుమార్, ఐసీ ఎన్ఐఆర్డీ నుంచి ప్రసాద్ మోహిత్, వెస్లీ అండ్ టీం నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ నుంచి మురళీ, సందీప్, ఆబేద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మైల్వార్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



హెచ్‌ఎం, ఏజెన్సీ మహిళలతో మట్లాడుతున్న విద్యాధికారి దూప రాములు

బషీరాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి):'మధ్యాహ్న భోజన అందక విద్యార్థులు పస్తులు' అంటూ ఆంధ్రజ్యోతి మెయిన్ ఎడిషన్‌లో మంగళవారం ప్రచురితమైన కథనానికి ఆశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ క్రమంలో బషీరాబాద్ విద్యాధికారి దూప రాములు మైల్వార్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వెంకటప్పతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఎందుకు వండిపెట్టలేదనేదానిపై ఆరా తీశారు. మూడు నెలలకు సంబంధించి బిల్లులు రాకపోవడంతో భోజనం వండి పెట్టలేదని విద్యాధికారికి వివరించారు. భోజన ఏజెన్సీ మహిళలను పాఠశాలలకు పిలిపించిన విద్యాధికారి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు త్వరలో ఖాతాలో జమ అవుతాయని, విద్యార్థులకు భోజనం వండి పెట్టాలని సముదాయించగా ఒప్పుకున్నారు. అనంతరం నిర్వాహకులు పాఠశాలలో విద్యార్థులకు యధావిధిగా భోజనం వండి పెట్టారు. అనంతరం విద్యాధికారి స్థానిక ఉపాధ్యాయులతో సమావేశమై పలు అంశలపై చర్చిస్తూ సూచనలు చేశారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కసరత్తు



డ్రిల్లింగ్ మిషన్‌తో మట్టి నమూనాల సేకరణ

బషీరాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): బషీరాబాద్ (నవాంద్గీ) రైల్వేస్టేషన్ గేటు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆశాఖ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో ప్రత్యేక డ్రిల్లింగ్ మిషన్‌తో భూగర్భంలో మట్టి నమూనాల సేకరణ పరీక్షకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ ప్రాంతలో ఆర్‌యూబీ నిర్మాణం చేపట్టకపోవడంతో రెండు ట్రాకుల మీదుగా ఏర్పాటు చేసిన రైల్వేగేటుతో వాహనదారుడు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ రైల్వే అధికారులు ఆర్‌యూబీ నిర్మాణానికి మట్టి నమూనా పరీక్షలు చేయిస్తుండటంతో వాహనాదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌యూబీ నిర్మాణం చేపట్టి గేటు కష్టాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.



జేసీబీతో ట్రాక్టర్‌లో లోడింగ్

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

మోమిన్‌పేట్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాస్లాబాద్ గ్రామ శివారులోని సర్వే నెం.36లో హైదరాబాద్‌కు చెందిన రియల్ వ్యాపారి నందివాగు ప్రాజెక్టు కుడి వైపు ఎఫ్‌టీఎల్‌కు దగ్గర భూమిని కొనుగోలు చేశాడు. అక్కడ ఫామ్‌హౌస్‌ను ఏర్పాటు చేశారు. ఫామ్‌హౌస్‌కు వెళ్లేందుకు రోడ్డు కోసం గత రెండు రోజులుగా సర్వే నెం.36లో అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ రవీందర్‌ను వివరణ కోరగా మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మట్టిని తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ అధికారులు గోవర్ధన్‌ను అక్కడికి పంపించి జేసీబీ, ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు.

38 కిలోల గంజాయి పట్టివేత

- నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



పట్టుబడిన గంజాయి, నిందితులు

శంకర్‌పల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న 38 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకుని నలుగురు యువకులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నార్సింగి ఏసీపీ రమణగౌడ్ మంగళవారం రాజేంద్రనగర్ ఎస్‌వోటీ సీఐ అంజయ్య, మోకిల సీఐ వీరబాబుతో కలిసి వివరాలు వెల్లడించారు. ఒడిశా నుంచి గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు యువకులను కొల్లూరు గేటు సమీపంలోని బృందావనం గార్డెన్ వద్ద రాజేంద్రనగర్ ఎస్ఓటీ, మోకిల పోలీసులు పట్టుకున్నారు, ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన ప్రదీప్ వద్ద కొనుగోలు చేసిన గంజాయిని నలుగురు దశరథ్‌ప్రధాన్, సిబానహక్, నీలూ మండల్, సాగర్‌సస్‌మల్ తరలిస్తుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 38కిలోల గంజాయితో పాటుగా రూ.2 వేల నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయిని అమ్మిన ప్రదీప్‌పై కేసు నమోదు చేశామని, పరారీలో ఉన్న అతన్ని త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ స్థలంలో తాటిమొక్కలు నాటాలి

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



ధర్నాలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

ఘట్‌కేసర్ రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలంలో తాటి, ఈత మొక్కలు నాటి గీత కార్మికులకు జీవనోపాధి కల్పించాలని మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. పోచారం మున్సిపాలిటీ, కొర్రెములలో కల్లు గీత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మంగళవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సంఘీభావం తెలిపారు. రియల్ వ్యాపారులు నరికి వేసిన తాటిచెట్లను పరిశీలించారు. నరికిన తాటిచెట్ల స్థానంలో కొత్తగా తాటి, ఈత మొక్కలు నాటాలన్నారు. అంతకుముందు టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ కల్లు గీత కార్మికుల ధర్నాకు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కట్ట దర్శన్, బుర్ర వెంకటేష్‌గౌడ్, కార్యదర్శి బైరు పాండుగౌడ్, అనిల్‌గౌడ్, బాబురావుగౌడ్, జగదీష్‌గౌడ్‌పాల్గొన్నారు.


నేత్రాల సంరక్షణలో అజాగ్రత్త తగదు

- టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



మహిళలతో మాట్లాడుతున్న సుంకిరెడ్డి

ఆమనగల్లు, జూలై 8(ఆంధ్రజ్యోతి): కళ్ల సంరక్షణలో అజాగ్రత్త తగదని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కంటి సమస్యలతో ఎవరూ ఇబ్బంది పడొద్దన్న ఉద్దేశంతో నియోజకవర్గ వ్యాప్తంగా మెగా కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం సీకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో 4వ రోజు నిర్వహించిన మెగా కంటి వైద్యశిబిరాన్ని రాఘవేందర్‌రెడ్డి సందర్శించారు. 800 మంది రాగా 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 350 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. దృష్టిలోపం ఉన్న 30 మందికి తొలిరోజు ఐవోఎల్ ఆపరేషన్ చేయించినట్లు చెప్పారు. ఫౌండేషన్ సభ్యులు నరేందర్‌గౌడ్, యూసఫ్ బాబా, శ్రీరాములు, అభినవ్‌రెడ్డి, గణేశ్, యాదయ్య, రమేశ్‌నాయక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

తహసీల్దార్ బదిలీపై సంబురాలు

పరిగి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): భూవివాదాల్లో ఆరోపణలు ఎదుర్కొన్న పరిగి తహసీల్దార్ ఆనంద్‌రావుపై బదిలీవేటు వేసిన సందర్భంగా మంగళవారం పరిగి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆయాసంఘాల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బస్సు చంద్రయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్, ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌లు మాట్లాడారు. అవినీతికి పాల్పడిన తహసీల్దార్ ఆనంద్‌రావును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హబీబ్,సత్తయ్య, రఘురాం, ఆశోక్, చిట్టుపవర్, బాలయ్య పాల్గొన్నారు.

బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో సందర్శించాలి

అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్



బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

బొంరాస్‌పేట్/కొడంగల్/కోట్‌పల్లి జూలై8 (ఆంధ్రజ్యోతి): బూత్‌లెవల్ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రతీ ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాల పరిశీలనతో మార్పులు, చేర్పులపై జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్‌వోలకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సమావేశం నిర్వహించారు. నాయకులు పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఏ (బూత్ లెవల్ అసిస్టెంట్)లను నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఇదిలా ఉంటే బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతీ ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలించాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. కోట్‌పల్లి మండలంలోని రాంపూర్ జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్‌లెవెల్ అధికారులకు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్, ఎంఈవో చంద్రప్ప, ట్రైనర్లు నర్సిములు, కృష్ణారెడ్డి, ఆర్ఐ భాగ్యలక్ష్మి, జగదీష్, బల్‌రాజ్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా పక్కాగా ఉండాలి



మాట్లాడుతున్న డీఎల్ఎంటీ ఇమ్మాన్యుయెల్

కేశంపేట : ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా పక్కగా రూపొందించే బాధ్యత బూత్ లెవల్ అధికారి(బీఎల్‌వో)దేనని జిల్లా మాస్టర్ ట్రైనర్ ఇమ్మాన్యుయెల్ తెలిపారు. కేశంపేట మండలం కొత్తపేట రైతువేదికలో మంగళవారం బీఎల్‌వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదుకు ఫాం-6ను వాడాలని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి బీఎల్‌వోలు కనీస అవగాహన కల్పించాలని సూచించారు. ప్రవాస భారతీయుల కోసం ఫాం-6ఏను వినియోగించాలని వివరించారు. ఫాం-7 చనిపోయిన, శాశ్వతంగా నివాసం మార్చుకున్న వారి ఓటర్లను తొలగించాలని సూచించారు. ఫాం-8 ద్వారా పేర్లు, అడ్రస్‌లలో తప్పులుంటే సరిచేయాలని తెలిపారు. తహసీల్దార్ ఆజంఅలీ, ఎన్నికల నిర్వహణ డీటీ బాలవర్ధన్, కేశంపేట డీటీ గీత, ఆర్ఐ నివేదితలు పాల్గొన్నారు.



దామోదర రాజనర్సింహకు వినతి పత్రం ఇస్తున్న లిక్కి వెంకటరెడ్డి

మేడిపల్లిలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయండి

యాచారం, జూలై 8(ఆంధ్రజ్యోతి): మేడిపల్లి గ్రామంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు లిక్కి వెంకటరెడ్డి నగరంలో మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రమందించారు. గ్రామంలో ఆసుపత్రి ఏర్పాటుకు భవన వసతి ఉందని, మరో రూ.20లక్షల నిధులు వెచ్చించి భవనానికి మరమ్మతులు చేయిస్తే అందుబాటులోకి వస్తుందని కోరారు. మేడిపల్లిలో ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేస్తే చుట్టూ పది గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందుతాయని పేర్కొన్నారు. దాంతో ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ నారాయణ రెడ్డికి అదేవ వినతిపత్రాన్ని పంపినట్లు వెంకటరెడ్డి చెప్పారు.

స్కూల్‌కు బ్యాండ్‌సెట్ వితరణ

షాద్‌నగర్‌రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం చిన్నచిల్కమర్రి ప్రైమరీ స్కూల్‌కు గ్రామానికి చెందిన విజయేందర్‌రెడ్డి బ్యాండ్‌సెట్‌ను మంగళవారం అందించారు. ఈమేరకు హెచ్‌ఎం కృష్ణయ్య ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

డీడీలు కట్టినా.. ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తలేరు!



డీఈకి వినతిపత్రమిస్తున్న మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు నవీన్, మల్లేష్

కేశంపేట, జూలై 8(ఆంధ్రజ్యోతి): రైతులు విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు, వైరు కోసం డీడీలు కట్టినా విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఈమేరకు మంగళవారం షాద్‌నగర్ పట్టణంలో డీఈ శ్యామ్‌సుందర్‌రెడ్డికి మాజీ సర్పంచ్ కె.నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, జగన్‌రెడ్డి, కృష్ణలు వినతిపత్రం ఇచ్చారు. మండల పరిధిలోని కొత్తపేటకు చెందిన దాదాపు 25 మంది రైతులు సంవత్సరం కింద నూతన విద్యుత్ కనెక్షన్, ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు, వైరు కోసం డీడీలు తీసి అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. అయితే, ఏడాది గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వివరించారు. గ్రామంలో రైతులు కరెంటు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్వీసు కనెక్షన్ కోసం రూ.4,950 ఉండగా.. అధికారులు రూ. 7,000 తీసుకుంటున్నారని తెలిపారు. ఇంటి కనెక్షన్‌కు అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు వెంటనే వైర్లు, టాన్స్‌ఫార్మర్, స్తంభాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన డీఈ 10 రోజులలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో వసతులు కల్పించాలి

ఆమనగల్లు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ అన్నారు. విద్యా రంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఆమనగల్లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈవో పాండుకు అందజేశారు. చాలా పాఠశాలల్లో గదులు సరిపడాలేకపోవడం, తాగునీటి సమస్య, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంతోష్ కోరారు. నాయకులు అనిల్, సాయి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నోటుబుక్స్ పంపిణీ

షాద్‌నగర్ రూరల్, జూలై8(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. బీజేవైఎం నాయకుడు శశికృష్ణ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మాజీ జడ్పీటీసీ సాయికృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు సందీప్, మురళి, గిరిబాబు, బాల బ్రహ్మచారి, వినోద్ నాయక్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు అందజేత

ఇబ్రహీంపట్నం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): వ్యాపారవేత్త ముత్యాల హరికిషన్ తన జన్మదినం సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం బాలికల ప్రాథమిక పాఠశాలలో బాలికలకు స్కూల్ బ్యాగులు అందజేశారు. పట్టుదలతో చదివితేనే మంచి భవిష్యత్ ఉంటుందని హరికిషన్ అన్నారు. చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని బాలకలకు సలహా చేశారు. మండల విద్యాధికారి హీర్యానాయక్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ క్యాబినెట్ మెంబర్ కేవీ రమేష్‌బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొరివి రవి, టీచర్లు రెహానా బేగం, శంకర్‌రావు తదితరులున్నారు.

కంచె దాటలేరు

(ఐదో పేజీ తరువాయి)



మొయినాబాద్ : కనకమామిడిలో ప్రభుత్వ భూమికి కంచె ఏర్పాటు చేస్తున్న అధికారులు(ఫైల్)

కబ్జాకు గురైన పలు చోట్ల అక్రమ నిర్మాణాలను తొలగించారు. ప్రహరీలు తొలగించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కలెక్టర్, చేవెళ్ల ఆర్డీవో ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం ముందుకు సాగుతోంది. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కెపల్లిలో సర్వే నంబర్ 180లో నగరానికి చెందిన వ్య క్తులు 1.17 ఎకరాల భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దాంతో మంగళవారం తహసీల్దార్ గౌతమ్‌కుమార్ రెవెన్యూ సిబ్బంది, పోలీసులతో కలిసి ఘటనా స్థలికివెళ్లి నిర్మాణాలు కూల్చి భూమిని స్వాధీనం చేసుకున్నారు.

రూ.200 కోట్ల విలువైన భూముల స్వాధీనం

మండలంలో రెండు నెలలుగా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. మండలంలోని కనకమామిడిలో సర్వే నంబర్ 510 ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. సురంగల్ రెవెన్యూలో 33లో దాని పక్కనే ఉన్న నజీబ్‌నగర్ రెవెన్యూలోని సర్వే నంబర్4లో, కనకమామిడి రెవెన్యూ సర్వే నంబర్ 104లో ఆక్రమణకు గురైన నాలా భూమిని స్వాధీనం చేసుకొని సహజసిద్ధమైన నాలా ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. తోలుకట్ట గ్రామంలోని సర్వే నంబర్ 143, 155లో కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకున్నారు. చిలుకూరు రెవెన్యూలోని సర్వే నంబర్ 457 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన షెడ్‌ను కూల్చివేసి స్వాధీనం చేసుకున్నారు. అజీజ్‌నగర్ రెవెన్యూలోని సర్వే నంబర్ 49లో అక్రమ నిర్మాణాలను కూల్చారు. హిమాయత్‌నగర్, పెద్దమంగళారం గ్రామా ల్లో ఆక్రమణకు గురైన భూములు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న భూముల విలువ దాదాపుగా రెండువందల కోట్లకు పైగానే ఉంటుంది.

ప్రభుత్వ భూమిలో బోర్డు పాతిన అధికారులు

శంషాబాద్ రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సుల్తాన్‌పల్లి పంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ 129, 142లో కొన్నేళ్ల క్రితం రియల్‌ఎస్టేట్ వ్యాపారులు 25.10 ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చి కబ్జా చేశారు. దీనిపై గ్రామానికి చెందిన యాటకిరి సిద్దేశ్వర్ కోర్టులో కేసు వేశారు. కోర్టు ప్రభుత్వ భూమిగా తేల్చడంతో అధికారులు ఇటీవల భూమిని స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ రవీందర్ దత్ ఆదేశాల మేరకు ఆర్‌ఐలు కృష్ణ, సారిక, రెవెన్యూ సిబ్బంది మంగళవారం ప్రభుత్వ భూమి అని బోర్డులు పాతారు. ఎవరైనా ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ప్రభుత్వ భూమిలో బోర్డును ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న పెంటయ్య

ఆమనగల్లు, జూలై 8(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ జె.పెంటయ్య ఆ రోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడి దారుల కొమ్ముకాస్తూ కార్మికుల, పేదల, రై తుల సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డా రు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం సీఐటీయూ సమావేశం నిర్వహించారు. కార్మికుల హక్కుల సాధనకు నేడు(బుధవారం) తలపెట్టిన సార్వత్రిక సమ్మె సన్నాహకంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో వివిధ రంగాల కా ర్మికులు పాల్గొన్నారు. సమ్మెలో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెంటయ్య పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ కల్పించాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దూసకంటి యాదయ్య, కృష్ణయ్య, సు రేందర్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలందించాలి

ఆమనగల్లు, జూలై 8(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలో శిబిరాల నిర్వాహణ ద్వారా పేదలకు ఉచిత వైద్యసేవలు అందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థలు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గోవర్దన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్, పత్యానాయక్ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 70 మందికి మధుమేహం ఉన్నట్లు గుర్తించి నివారణ చర్యలు వివరించి మందులు అందజేశారు. ఆరోగ్య సంరక్షణ, సీజనల్ వ్యాధులపై ప్రజలకు లయన్స్‌క్లబ్ సభ్యులు అవగాహన కల్పించారు. లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ ఎం. చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, పీఆర్వో పాషా, సంయుక్త కార్యదర్శి కొరివి వెంకటయ్య, క్లబ్ సభ్యులు ఉప్పల రాములు, పత్యానాయక్, రామ్మోహన్, కర్నాటి కొండల్ రెడ్డి, గణేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ జోగు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల అభివృద్ధి



కేశంపేట : మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య

కేశంపేట/చౌదరిగూడ/మంచాల, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని కేశంపేట ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి సంబురాల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన మహిళా సంఘాల సభ్యులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాలు ఎంతో ప్రగతిని సాధించాయని తెలిపారు. మహిళా సంఘాల బలపేతానికి స్కూల్ యూనిఫాం కుట్టుకేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్‌పర్సన్ల నియామకం, పౌల్ట్రీ, డెయిరీ, ఎంటర్‌ప్రైజెస్, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు నడపడం తదితర ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో మహిళలు కోటీశ్వరులు కావాలని సూచించారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి గీత, ఏపీఎం భగవంతు, సీసీలు తదితరులున్నారు. కాగా, మహిళా సంఘాలు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కాంగ్రెస్ కొందుర్గు మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలు నిర్వహించారు. ఏపీఎం జయమాలి వీవోఏలున్నారు. మంచాల మండల కేంద్రంలో డ్వాక్రా మహిళలు ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఇందులో మహిళా సమాఖ్య సెర్ప్ అధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలు, సంస్థాగత నిర్మాణం, ఆర్థిక చేకూర్పు, వ్యవసాయ ఆధారిత జీవనోపాధి, ఉపాధి, మానవ అభివృద్ధి తదితర అంశాలపై వివరించారు. మహిళా సమాఖ్య ఏపీఎం శోభ ఆధ్వర్యంలో నిర్వహించి న ఉత్సవాల్లో తహసీల్దార్ ప్రసాద్‌రావు, తదితరులున్నారు.



చౌదరిగూడ : కొందుర్గులో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

మాట తప్పని నేత వైఎస్సార్



షాద్‌నగర్ అర్బన్ : కాంగ్రెస్ నాయకులతో కలిసి వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్/చేవెళ్ల/యాచారం/మంచాల/ఆమనగల్లు/కడ్తాల్/తలకొండపల్లి/చౌదరిగూడ/షాబాద్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన మాట తప్పని, మడమ తిప్పని నేత దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం షాద్‌నగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు విశ్వం, జి.బాల్‌రాజ్‌గౌడ్, కొంకళ్ల చెన్నయ్య, ఎస్డీ ఇబ్రహీం, కృష్ణారెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, జమ్రుద్‌ఖాన్, తదితరులున్నారు. రాజశేఖర్‌రెడ్డి సేవలు ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో వైఎస్సార్ విగ్రహానికి మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, మండలాధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, డైరెక్టర్ పాండుయాదవ్, సీనియర్ నాయకులున్నారు. రాష్ట్ర ప్రగతి కోసం వైఎస్సార్ ఎంతగానో పాటుపడ్డారని, పేదలంటే ఆయనకు ఎనలేని అభిమానమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. యాచారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మంచాల మండలం లింగంపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ రాష్ట్రనేత కొంగర విష్ణువర్దన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడమ నరేందర్‌రెడ్డి, జెనిగె వెంకటేష్‌యాదవ్, మూర్తి, మార సురేష్, ఐలేష్‌యాదవ్, తదితరులున్నారు. వైఎస్సార్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లీ రాములు, ఆమనగల్లు మండలాధ్యక్షుడు జగన్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఏ ఖలీల్, కృష్ణనాయక్, ఫరీద్, విజయ్, ఖాదర్‌ఖాద్రి, వస్పుల శ్రీకాంత్, వస్పుల శ్రీశైలం, రాజశేఖర్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు. కడ్తాలలో మండలాధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. చేగూరి వెంకటేష్, నరేశ్‌నాయక్, లక్ష్మయ్య, జహంగీర్‌అలీ, సత్యం యాదవ్, యాదయ్యగౌడ్, బాల్‌రాజ్, లక్ష్మణ్ నాయక్, రామకృష్ణ, తదితరులున్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. మోహన్‌రెడ్డి, అజీం, ఆరీఫ్, రవీందర్ యాదవ్, యాదయ్య, డేవిడ్, డిగ్రీకృష్ణ, రాములు, చెన్నకేశవులు, యాదగిరి, తదితరులున్నారు. జిల్లేడ్‌చౌదరిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. షాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్దార్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు అశోక్, మల్లేష్, సీనియర్ నాయకులు చేవెళ్ల స్వామి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అన్వర్, గౌరీశ్వర్, శేఖర్, ఆంజనేయులు, జంగయ్య, జానీ, మల్లేష్, శ్రీనివాస్, అంజయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి పెద్దపీట

కడ్తాల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): గిరిజనుల ఉద్ధరణకు, తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మాడ్గుల మండలంలోని డాకూ భగత్ మహారాజ్ ఘాట్‌ను మంగళవారం కడ్తాల మండలం మైసిగండి గిరిజనులతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ సందర్శించారు. ఘాట్ వద్ద పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. ఇందిరగిరి జల వికాస పథకం ద్వారా గిరిజనుల బీడు భూములను సాగులోకి తెస్తున్నట్లు చెప్పారు. అన్ని తండాలకు బీటీ రోడ్లు నిర్మించి రవాణ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందన్నారు. నాయకులు జవహర్‌లాల్ నాయక్, రాందాస్ నాయక్, తులసీరామ్ నాయక్, గోపి, చందు, ప్రేమ్‌కుమార్, లక్ష్మణ్, బాబులాల్, తదితరులు పాల్గొన్నారు.



భగత్ మహారాజ్ ఘాట్ వద్ద శ్రీనివాస్‌గౌడ్, గిరిజన నాయకులు

ఆత్మరక్షణకు కరాటే అవసరం

షాబాద్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజిని అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు 12వ సౌత్ ఇండియా నేషనల్ చాంపియన్‌షిప్ పోటీల్లో ఎంపికవ్వడంతో ప్రిన్సిపాల్ వారిఇన అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరెటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమ్య, రేణుక, మాస్టర్ చెన్నయ్య తదితరులున్నారు.



విద్యార్థినులతో ప్రిన్సిపాల్ శివరంజిని, మాస్టర్ చెన్నయ్య



చౌదరిగూడలో భోజనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం

చౌదరిగూడ, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. మంగళవారం జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యంతో చేసిన మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. జీహెచ్ఎం సునిత, నాయకులు రవికుమార్, యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలకు ఏర్పాట్లు

ఆమనగల్లు/ఆదిభట్ల/శంషాబాద్/, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయం గురుపౌర్ణమి దినోత్సవ వేడుకలకు ముస్తాబైంది. రేపు (గురువారం) నిర్వహించే వేడుకలకు శ్రీ సాయిబాబా సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు బి. మధుసూదన శర్మ, పాలాది ఆంజనేయులు తెలిపారు. ఆదిభట్ల మున్సిపల్ పరిధి కొంగరకలాన్‌లోని షిరిడీ సాయిబాబా ఆలయంలో నేటి నుంచి గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకోలు రవీందర్‌రెడ్డి తెలిపారు.

క్రైం కార్నర్

ఆర్టీసీ బస్సులో వృద్ధురాలి మృతి

కేశంపేట/కొత్తూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్తున్న ఓ వృద్ధురాలు ఆర్టీసీ బస్సులోనే మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కేశంపేట గ్రామానికి చెందిన నారని అనసూయమ్మ అలియాస్ హంసమ్మ(63) కొంతకాలంగా ఆస్తమాతో బాధపడుతోంది. ఈక్రమంలో ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం కుమారులు పాండు, సుధాకర్‌తో కలిసి హైదరాబాద్‌లోని ఉస్మానియాకు ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా మార్గమధ్యలో కొత్తూర్ సమీపంలో బస్సులోనే మృతిచెందింది. గమనించిన కుటుంబ సభ్యులు కేశంపేటకు తీసుకువచ్చారు. వృద్ధురాలి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇప్పటివరకు మాతో మాట్లాడి వెళ్లిందని పలువురు చర్చించుకుంటూ విషాదంలో మునిగిపోయారు. కాగా, విషయం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్ట్ రమణగౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థికసాయం అందించారు.

ఆరేళ్ల పాపను అపహరించిన మహిళ

- కేసు నమోదు చేసిన ఆర్జీఐఏ పోలీసులు
- ఆలస్యంగా వెలుగులోకి..

శంషాబాద్ రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : కల్లు కాంపౌండ్ నుంచి ఆరేళ్ల పాపను గుర్తుతెలియని మహిళ అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ బాల్‌రాజు కథనం మేరకు.. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం, కంచన్‌పల్లి గ్రామానికి చెందిన క్యాత్రిమోని రమేష్, లక్ష్మమ్మ దంపతులు. ఈ నెల 1న లక్ష్మమ్మ కల్లు తాగడానికి తన ఇద్దరు కూతుళ్లు కీర్తన(6), అర్చన(3)లను తీసుకుని స్వగ్రామం నుంచి రైలులో శంషాబాద్‌లోని కల్లు కాంపౌండ్‌కు చేరుకుంది. ఈక్రమంలో అదే కల్లు కాంపౌండ్‌లో వారిపక్కన కూర్చున్న ఓ గుర్తుతెలియని మహిళ పెద్ద పాప కీర్తనను పిలిచి.. తన వద్ద కూర్చోబెట్టి కల్లు తాగించినట్లు నటించి పాపను అపహరించుకెళ్లింది. ఆ తర్వాత లక్ష్మమ్మ మంగళవారం ఆర్జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ ఫుటేజీలో గుర్తుతెలియని మహిళను గుర్తించారు. ఆమె పాపను ఎత్తుకెళుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. బస్‌స్టాండ్‌కు వెళ్లి బస్ ఎక్కినట్లు గుర్తించారు. త్వరలోనే పాపను క్షేమంగా తీసుకొస్తామని సీఐ బాల్‌రాజు తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.

మూడున్నర తులాల పుస్తెలతాడు అపహరణ

ఇబ్రహీంపట్నం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి కప్పాడు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగుడు ఇంట్లోకి వెళ్లేందుకు గేటు తీస్తున్న ఓ మహిళ మెడలోంచి మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లాడు. పోలీసుల కథనం ప్రకారం.. కప్పాడుకు చెందిన బూడిద పద్మమ్మ(58) ఇంటి గేటు తీసే క్రమంలో వెనకాల నుంచి వచ్చిన దుండగుడు పుస్తెలతాడు లాక్కొని స్కూటీపై పరారయ్యాడు. పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేయగా గ్రామంలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. వ్యక్తి మృతి

మాడ్గుల, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో బైకిస్ట్ అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకొంది. సీఐ వేణుగోపాల్ కథనం మేరకు.. మాడ్గుల గ్రామానికి చెందిన దుబ్బ వెంకటయ్య కుమారుడు రవికుమార్(28) మంగళవారం బ్రాహ్మణపల్లి వైపు బైక్‌పై వెళుతున్నాడు. బ్రాహ్మణపల్లి నుంచి మాడ్గుల మీదుగా అప్పారెడ్డిపల్లి వెళ్లే ఆర్టీసీ బస్సు సెయింట్‌మేరీ హైస్కూల్ సమీపాన ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో రవికుమార్ అక్కడికక్కడే మృతి చెందాడని, డ్రైవర్, కండక్టర్ అక్కడి నుంచి వెళ్లిపోయారని సీఐ చెప్పారు.

తీరనున్న పరేషన్

(ఐదో పేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నారు. ఇందు కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.

కార్డుల పంపిణీకి ఏర్పాట్లు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డుల జారీ కోసం కేబినెట్ సబ్‌కమిటీని నియమించింది. కొత్త రేషన్ కార్డులు ఏవిధంగా జారీ చేయాలి...? అర్హతలు ఏమిటి..? అనేదానిపై సబ్ కమిటీ పలు సూచనలు చేసింది. వీటికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త కార్డుల కోసం, అలాగే కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను జత చేసేందుకు ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వాటిని అధికారులు పరిశీలించి అర్హుల జాబితాను రూపొందించారు. కాగా రేషన్ కార్డుల జారీ నిరంతరాయంగా కొనసాగే ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేస్తున్నారు. జిల్లాలో కొత్తగా 54,606 రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఇందు కోసం అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల్లో ఇప్పటి వరకు 2,422 కార్డులను ఆమోదించారు. ఇందులో 8,100 యూనిట్లు ఉన్నాయి. ఇంకా క్షేత్ర స్థాయిలో ఇన్‌స్పెక్టర్ వద్ద 47,500 పెండింగ్‌లో ఉన్నాయి. త్వరలో ఇవి పరిష్కారం కానున్నాయి.

ఎక్కువగా మార్పులు చేర్పుల కోసం..

రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల కోసం ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయి. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, ఇప్పటికే ఉన్న కార్డుల్లో మార్పులు, చేర్పులు చేయాలని కోరుతూ కుప్పలుతెప్పలుగా దరఖాస్తులు వచ్చాయి. జిల్లాలో 1,11,576 దరఖాస్తులు మార్పులు చేర్పులు, పేర్లు జతచేయడం కోసం వచ్చాయి. ఇందులో 1,82,649 యూనిట్లు ఉన్నాయి. వచ్చినవాటిలో 89,503 దరఖాస్తులు ఆమోదించారు. వీటిలో 1,45,605 యూనిట్లున్నాయి. 33వేలు పెండింగ్‌లో ఉన్నాయి.

మొత్తం రేషన్ కార్డులు 5.72 లక్షలు

జిల్లాలో కొత్త రేషన్ కార్డులతో కలుపుకుని మొత్తం 5.72 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. అందులో 18 లక్షల యూనిట్లు ఉండగా, వీటికి ప్రతి నెలా 11562.725 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం కేటాయిస్తున్నారు. ప్రతీ కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున బియ్యం సరఫరా చేస్తున్నారు. అన్నపూర్ణ ఆహార భద్రత కింద కార్డుపై 10 కిలోలు, అంత్యోదయ కార్డు కింద కార్డుపై 35 కిలోలు పంపిణీ చేస్తున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా వసతుల కల్పన

కడ్తాల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్, ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కడ్తాల మండలం మైసిగండి ఆశ్రమ పాఠశాలను మంగళవారం శ్రీనివాస్‌గౌడ్ సందర్శించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌తో కలిసి పరిసరాలను, భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు డాక్టర్ కిరణ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి శ్రీనివాస్ గౌడ్ భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. కాస్మోటిక్ చార్జీలు 200 శాతం, డైట్ చార్జీలు 40శాతం పెంచిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతీ వసతి గృహంలో రూ.5లక్షలతో నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. మైసిగండి ఆశ్రమ పాఠశాలలోని సమస్యలను ఎమ్మెల్యే నారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హెచ్‌డబ్ల్యూవో బాల్‌రాజ్, హెచ్‌ఎం పాపయ్య, టీచర్లు, నాయకులు జవహర్‌లాల్, తులసీరామ్‌నాయక్, హీరాసింగ్, రామునాయక్, తదితరులు పాల్గొన్నారు.



మైసిగండి ఆశ్రమ పాఠశాలను పరిశీలిస్తున్న శ్రీనివాస్ గౌడ్